నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 31 జనవరి 2025 పేజీలు 8

# కొరతా..? కాదు కాదు..!

- అంతా స్టాంప్‌వెండర్ల కృతిమ కొరత..!
- బాండ్లు,అగ్రిమెంట్లా మా దగ్గర స్టాంప్‌లు లేవ్..!
- రిజిస్ట్రేషన్‌లు చేయించుకుంటారా స్టాంప్‌లు ఇస్తాం..
- ఈ తతంగం అంతా సబ్ రిజిస్ట్రార్ కనుసన్నలలోనేనా..?
- స్టాంప్ వెండర్ల పై ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదంటే ..దొరవారి అండతోనేనా..?
- ఇష్టానుసారంగా రైతుల నుండి రిజిస్ట్రేషన్ చలానాలు వసూళ్ళు
- స్టాంప్‌ల కోసం డోన్,గుత్తికి వెళ్లాల్సిన దుస్థితి..
- అధిక వసూళ్ళు తాళలేక లబోదిబోమంటున్న ప్రజలు, రైతులు


2లో
ప్యాపిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

## తుస్సుమన్న
# నగర పాలక సమావేశం

- 48.24 కోట్ల బడ్జెట్ కు ఆమోదం
- 6.79 కోట్లు ఖర్చుకు 17 తీర్మానాలకు గ్రీన్ సిగ్నల్
- కూడళ్ళలో ఫ్లెక్సీలు ఏర్పాటు నిషేధం


మాట్లాడుతున్న మేయర్ బి వై. రామయ్య


మాట్లాడుతున్న కమిషనర్ రవీంద్ర బాబు

**కర్నూల్ నగరం, మేజర్ న్యూస్ :** నగర మేయర్ బి వై. రామయ్య అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్, సర్వసభ్య సమావేశం ప్రశ్నించే వారు లేక తుస్ మంది. గురువారం ఎస్బిఐ కాలనీలోని మున్సిపల్ నూతన కౌన్సిల్ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని 11.45 నిలకు ప్రారంభించగా మొదట జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని 2 నిముషాలు మౌనం పాటించారు. కర్నూలు నగరపాలక సంస్థ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 48 కోట్ల 24 లక్ష ల 18 వేల బడ్జెట్‌ను పాలకవర్గం ఆమోదించారు. అనంతరం


సమావేశానికి హాజరైన కార్పొరేటర్లు

సాధారణ సమావేశం నిర్వహించి, 17 అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపారు. రూ.6.79 కోట్లతో వివిధ అభివృద్ధి పనుల కేటాయింపునకు పచ్చ జెండా ఊపారు. తరువాత కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలకు కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సమాధానం ఇచ్చారు. కూడళ్ళలో బ్యానర్లు నిషేధిస్తామని, ఏర్పాటు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. మహనీయులను అందరూ గౌరవించాలని, వారి విగ్రహాలు కనబడకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. పైగా దానివల్ల ప్రమాదం జరిగే అవకాశం సైతం ఉందన్నారు. మిగతా 2లో


కర్నూలు నగరం సంకల్ బాగ్ లోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న గరుడ పక్షి. బ్రహ్మోత్సవాల సమయంలో ఇలా గరుడ పక్షి రావడం ఆనవాయితీగా వస్తోంది.

## హరిహర క్షేత్రంలో
# ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

- ధ్వజారోహణతో ప్రారంభించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు,మేజర్‌న్యూస్:**కర్నూలు నగరంలోని సంకల్బాగ్‌లో హరి హర క్షేత్రంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారము ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా ఇక్కడ వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం రోజున ధ్వజారోహణ సమయంలో గరుడ మిగతా 2లో


2లో
ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్న టీజీ వెంకటేష్

# కిడ్నీ ట్రాన్స్‌ప్లెన్స్ (మార్పిడి)చేయిస్తానంటూ మోసం

- మొసగాడిని అరెస్టు చేసిన పోలీసులు
- కేసు నమోదు..రిమాండ్‌కు తరలింపు


వివరాలను వెల్లడిస్తు మద్దాయిని చూపిస్తున్న డిఎస్పీ ,పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** బెళగల్ మండలానికి చెందిన ఓ వ్యక్తికి కిడ్నీ ట్రాన్స్‌ప్లెంట్ (మార్పిడి) చేయిస్తా నని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ తెలిపారు. గురువారం నగరంలోని డిఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బెళగల్ మండలానికి చెందిన ఎం. నాగప్పఅనే వ్యక్తి గత మూడు సంవ త్సరాలుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఉన్నాడు. మిగతా 2లో

# హమ్మయ్యా..దిగొచ్చిన టమోటా

- ఆటోలలో వంద రూపాలయకు 10 కేజీలు
- ఎమ్మిగనూరు మార్కెట్లలో 25 కేజీల బాక్స్ రూ.100
- పెట్టుబడులు రావటం లేదని రైతుల ఆవేదన


2లో
పొలంలో కుప్పగా పోసిన టమోటా పంట

## ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న హత్యకేసులో
# నిందితులు అరెస్ట్


7లో
నిందితులను అరెస్టు చూపుతున్న డిఎస్పి వెంకట రామయ్య

# కొరతా..?కాదు కాదు..!

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ఆదాయంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తున్న విభాగాలలో స్టాంపు, రిజిస్ట్రేషన్‌లశాఖ ఒకటి. భూములు, పొలాలు, ప్లాట్లు, గృహాలు వంటివి కొనుగోలు చేయాలన్నా, విక్రయించుకోవలన్నా రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా పక్కగా సదరు విక్రయదారులు, కొనుగోలుదారులకు ఆన్‌లైన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయబడుతుంది. ఒక్కసారి రిజిస్ట్రేషన్ ఒక వ్యక్తిపై జరిగితే సదరు ఆ వ్యక్తి మరలా మరొకరికి విక్రయించాలన్నా, కొనుగోలు చేయాలన్నా పక్కా రిజిస్ట్రేషన్ ఉంటేనే లావాదేవిలు కొనసాగుతాయి. కాని కొందరు స్టాంప్‌వెండర్ల కాసులకక్కుర్తి వల్ల ప్రభుత్వం అందజేస్తున్న స్టాంప్‌లు, బాండ్లు కాస్తా వారి అక్రమార్జనకు దారి తీస్తున్నాయి. ప్రభుత్వం పుష్కలంగా సదరు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు స్టాంప్ పేపర్లను అందజేసినా కూడా కొందరి స్టాంప్‌వెండర్ల జేబులు నింపుకోవడానికి స్టాంప్ పేపర్లను కృత్రిమ కొరత సృష్టించి, మా దగ్గర స్టాంప్‌లు లేవంటూ ప్రజలు, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

పైన చెప్పుకున్నా, పాఠకులు చదివిన తంతు మొత్తం నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండల కేంద్రంలోని సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ జరుగుతున్న నిత్యతంతు ఇది. కార్యాలయం చుట్టూ చిన్నపాటి దుకాణాలు, బంకులు ఏర్పాటు చేసుకున్న కొందరు స్టాంప్‌వెండర్లు వారి అక్రమార్జన కొరకు స్టాంపుల కృత్రియ కొరత సృష్టించి, సదరు రిజిస్ట్రేషన్‌ల కోసం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బాండ్లు కావాలంటే, అగ్రిమెంట్ల కొరకు స్టాంపులు కావాలంటే మా దగ్గర లేవంటూ చెప్పడం దారుణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవేళ రిజిస్ట్రేషన్‌లు మావద్ద చేయించుకుంటే స్టాంపులు ఉన్నాయని, మీకు కావాలంటే ఇవ్వమంటూ ప్రజల ముఖానే చెబుతుండటం చూస్తుంటే సదరు స్టాంప్‌వెండర్లు ఎంతకు బరితెగించారో చెప్పనవసరంలేదు. అలాగే రిజిస్ట్రేషన్ చలానాలను వారికి ఇష్టమొచ్చినట్లు రైతుల నుండి అధిక డబ్బులను వసూళ్ళు చేస్తున్నారు.

సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టు పాగా వేసుకున్న స్టాంప్‌వెండర్లు అధిక వసూళ్ళకు పాల్పడుతున్నారంటూ గతంలో సంబంది సబ్ రిజిస్ట్రర్‌కు ప్రజలు ఫిర్యాదు చేసినా, అధికారి నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ప్రజలు సైతం ఆయనకు కూడా స్టాంప్‌వెండర్ల ద్వారా ఏమైనా అమ్యామ్యాలు అందుతున్నాయేమో కాబోలు చర్యలు తీసుకోవడంలేదు అని ప్రజలు అనుమానాలను బహిరంగంగానే వ్యక్తం చేస్తున్నారు. దొరవారికి స్టాంప్ వెండర్ల నుండి రోజు పెద్ద మొత్తంలోనే చేతులు తడుపుతున్నారు కాబట్టే ఎన్నిసార్లు వారిపై చర్యలు తీసుకోండి, అక్రమ వసూళ్ళను అడ్డుకోండంటూ నెత్తినోరు మొత్తుకొని చెబుతున్నా ఏమాత్రం పట్టీపట్టనట్లు మిన్నకుండిపోవడాన్ని చూస్తుంటే సాయంత్రం పెద్ద దొరవారు ఇంటికి వెళ్ళే సమయానికి జేబు నిండు కుండులా ఉంది కాబోలు అనే సందేహాలను సైతం బహిరంగ రహస్యంగా ప్రజలు అక్కడాఇక్కడా చెప్పుకోవడం పరిపాటిగా మారిపోయింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీ మేరకు పాత రిజిస్ట్రేషన్ స్టాంప్ పేపర్లు నాసిక్ నుండి అన్ని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరినాయంటూ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నప్పటికీ, ప్యాపిలి సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం మాత్రం అందుకు భిన్నంగా, విరుద్ధంగా వ్యవహరించడం అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి.

ఇప్పటికైనా సదరు రాష్ట్ర, జిల్లాస్థాయి సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ పెద్దలు, అధికారులు కాస్త ప్యాపిలి సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ జరుగుతున్న ఈ తతంగానికి స్వస్తి చెప్పి, ప్రజలను, రైతులను, క్రయవిక్రయదారులను సదరు ప్యాపిలి సబ్‌రిజిస్ట్రర్ దొరవారి అండదండలతో కృత్రియ కొరత సృష్టించి, అధిక వసూళ్ళకు పాల్పడుతున్న స్టాంప్‌వెండర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# హమ్మయ్యా..దిగొచ్చిన టమోటా



గోనెగండ్ల నుంచి మార్కెట్ తరలించేందుకు సిద్ధం చేసిన టమోటా

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా చుక్కలు చూపిన టమోటా ధర గత 15 రోజులుగా తగ్గు ముఖం పట్టింది. ఎమ్మిగనూరు మార్కెట్‌లో గురువారం 25 కేజీల బాక్స్ రూ.80 నుంచి రూ.100 వరకు ధర పలికింది. గ్రామీణ మార్కెట్ కిలో టమోటాల ధర పడిపోయింది. ఇతర ప్రాంతాలాలో వ్యాపారులు వంద రూపాలకు 10 కేజి ప్రకారం గ్రామ వీదుల్లో ఆటోలలో తిరిగి అమ్మకాలు జరుతున్నారు. ఒక్కసారిగా కిలో రూ.30 నుంచి రూ. 10 లకు ధర తగ్గడంతో ప్రజలు హమ్మయ్య టమోటా ధర తగ్గిందని ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే ఈ ధరలు ఇలాగే ఉంటే సాగు చేసిన రైతులు మాత్రం పెట్టు బడులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలాలలో దాదాపు 200 ఎకరాల్లో టమోటా పంటను సాగు చేశారు. బావులు, బోర్ల కింద సాగు చేసిన పంట 15 రోజులలో మరో 200 ఎకరాలలోని పంట కోతకు వస్తుంది. దీంతో టమోటా ధర మరింత తగ్గవచ్చునని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నియోజక వర్గంలో ని గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు రూరల్ ప్రాంతాలలో సాగు చేసిన టమోటా పంట ఎమ్మిగనూరు మార్కెట్ చేరుతుంది. ఏమైన ప్పటికి టమాట ధర తగ్గు ముఖం పట్టడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే పంటలు సాగు చేసిన రైతులు మాత్రం ధరలు పడిపోయాయి. పెట్టు బడులు కూడ రావటం లేదని వాపోతున్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి చేయాలి

**– స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్‌రెడ్డి**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టి కృషితో నియంత్రించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలోని కో ఆపరేటివ్ ఫంక్షన్ హాల్‌లో బాల్య వివాహాల నియంత్రణ, కిషోర్ వికాసం, మిషన్ వాత్సల్య తదితర కార్యక్రమాలపై అన్ని శాఖలతో వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, యూనిసెఫ్ బాలల రక్షణ అభివృద్ధి అధికారి మురళీకృష్ణ, ఆర్డీవోలు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా మార్చేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖతో పాటు అన్ని శాఖలు సమిష్టిగా సమర్ధవంతంగా కృషి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ అధికంగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని జిల్లాల్లో వర్క్ షాపులు నిర్వహజంచి బాల్య వివాహాలను అరికట్టేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు ప్రధాన అడ్డంకిగా ఉన్న బాల్య వివాహాల నియంత్రణ, టీనేజ్ ప్రెగ్నెన్సీని అరికట్టాలన్నారు. మిషన్ వాత్సల్యలో భాగంగా 8 నుంచి 14సంవత్సరాలు లోపు పిల్లల వరకు ఎలాంటి ఇబ్బందులు లేవని 15నుంచి 17 సంవత్సరాలలోని కిశోర బాలికలు చదువు మధ్యలోనే మానేయడం కారణంగా అతి పిన్న వయస్సులోనే పెళ్ళిల్లు జరిగి ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్న నేపథ్యంలో అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణకు రెవెన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, స్త్రీ శిశు సంక్షేమం శాఖలు ప్రధాన బాధ్యతగా తీసుకోవాలన్నారు. 1663 అంగన్‌వాడీ కేంద్రాలలో 33 శాతం పిల్లలు వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు లేకుండా ఉన్నారన్నారు. క్షేత్రస్థాయివలో సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు సమాచారం ఇవ్వడమే కాకుండా గత 15రోజుల నుంచి నిర్వహించే కార్యకలాపాలపై దృష్టి సారించి నియంత్రణ చర్యలు చేపట్టాలన్నార. తఅనంతరం యూనిసెఫ్ ప్రతినిధి మురళీకృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాల్య వివాహాలు నియంత్రణపై అర్థమయ్యే రీతిలో విశదీకరించారు. ఐసిడిఎస్ పిడి లీలావతి, ఆర్డీవోలు విశ్వనాథ్, నరసింహులు, నాగజ్యోతి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీఆర్‌డిఏ పిడి శ్రీధం రెడ్డి, డీఈఓ జనార్ధన్‌రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ తదితర జిల్లా అధికారులు, అన్ని ప్రాజెకక్టుల సిడిపిఓలు,సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



# హరిహర క్షేత్రంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజి తరువాయి)



వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి టీజీ వెంకటేష్

పక్షి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయడం ఆనవాయితీగా మారింది. బ్రహ్మోత్సవాల ముగింపు సమయంలో స్వామివారికి చక్రస్నానం చేయించేటప్పుడు కూడా గరుడ పక్షి ప్రదక్షిణలు చేయడం ఈ క్షేత్రం ప్రత్యేకత.శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 19వ వార్షిక బ్రహ్మోత్సవాలను మాజీ రాజ్య సభ సభ్యులు టీజీ వెంకటేష్ ధ్వజారోహణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు తెలిపారు. అప్పటి నుంచి కూడా ఎంతో నియమ, నిష్ఠలతో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన విధంగా పూజలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన ఈ క్షేత్రంలో తిరుమలలో జరిగే విధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని తలపెట్టి గత 19 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు టీజీ తెలిపారు. కర్నూలు ప్రజల పుణ్యఫలం, నియమ నిష్ఠలతో బ్రాహ్మణులు నిర్వహిస్తున్న పూజల ఫలితాల వలన ప్రతి బ్రహ్మోత్సవం ప్రారంభోత్సవం రోజున, అలాగే చివరి రోజు ఆయన చక్రస్నానం రోజున గరుడ పక్షి వచ్చి స్వామివారి ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి వెళ్లడం అనేది ఎంతో అద్భుత విషయమని అన్నారు. అలాగే చక్రస్నానం రోజున కూడా నదికి స్వామి వారిని తీసుకు వెళ్లినప్పుడు విగ్రహం తేలికగా ఉండి, చక్రస్నానం అయిన తర్వాత తిరిగి తీసుకు వచ్చేటప్పుడు విగ్రహం ఎంతో బరువు పెరుగుతుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ఎంతో మహిమ ఉంటేనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. పది రోజులపాటు ఎంతో సంప్రదాయబద్ధంగా జరిగే బ్రహ్మోత్సవాల్లో కర్నూల్ నగర ప్రజలే కాకుండా, చుట్టుపక్కల వారు కూడా పాల్గొని స్వామివారి కృపను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బీవీ రెడ్డి, బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గాప్రసాద్, శ్రీధర్, సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య, కార్పొరేటర్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ ట్రాన్స్‌ప్లెంట్ (మార్పిడి)చేయిస్తానంటూ మోసం

(మొదటి పేజి తరువాయి)

దీనిని అలుసుగా తీసుకున్న గూడూరు మండలం పొన్నకల్లు గ్రామానికి చెందిన బోయ నరసింహులు నాగప్ప కుమారుడైన మండ్ల రమేష్ నాయుడును కలిసి నాకు డాక్టర్లు తెలుసని రూ.3 లక్షలు ఇస్తే మీ నాన్న ఎం.నాగప్పకు కిడ్నీ ట్రాన్స్‌ప్లెంట్ (మార్పిడి)చేయిస్తానంటూ నమ్మించాడు. దీంతో బాధితుడి కుమారుడు అతని మాటలను నమ్మి గత సంవత్సరం నవంబరు నెలలో రూ.3 లక్షల 15 వేలు అందజేశాడు.అయితే డబ్బును తీసుకున్న ముద్దాయి బోయ నరసింహుడు అప్పటి నుండి కనబడకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని తాము మోసపోయామని గమనించిన బాధితుడి కుమారుడు ఈ నెల 27 వ తేదిన మూడవ పట్టణ పోలీసులను ఆశయించి పోలీసులకు జరిగిన విషయాన్ని ఫిర్యాదు రూపంలో వివరించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాపు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపడుతుండగా ముద్దాయి బోయ నరసింహుడు నగరంలోని కిసాన్‌ఘాట్ ప్రక్కన ఉన్న స్విమ్మింగ పూల్ వద్ద ఉన్నాడన్న సమాచారం మేరకు మూడవ పట్టణ సిఐ శేషయ్య,ఎస్సై మన్మధవిజయ్ తన సిబ్బందితో కలిసి అతనిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి రూ.1లక్ష స్వాధీనం చేసుకొని అతని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.అవయవాలమార్పిడి అన్నది ప్రభుత్వ విధానాల ప్రకారమే జరుగుతుందని ,ఇలాంటి మోసగాళ్లు చేప్పే మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని డిఎస్పీ ప్రజలకు సూచించారు.అనంతరం కేసులో ముద్దాయిని చాకచక్యంగా పట్టుకున్న మూడవ పట్టణ సిఐ,ఎస్సైలను సిబ్బందిని డిఎస్పీ బాబు ప్రసాద్ అభినందించారు.

# తుస్సుమన్న నగర పాలక సమావేశం

(మొదటి పేజి తరువాయి)

పార్కు స్థలాల ఆక్రమణలను కట్టడి చేస్తామని, పార్కుల వద్ద ఎంట్రీ రుసుమును ప్రైవేటు వ్యక్తులు వసూలు చేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పార్కు స్థలాల వద్ద ప్రహరీ గోడలు, బోర్డుల ఏర్పాటు చేస్తామన్నారు. వారంలోపు భారత జంతు సంక్షేమ మండలి నుండి ప్రాజెక్ట్ రికగ్నేషన్ సర్టిఫికెట్ (లైసెన్స్) వస్తుందని, వచ్చిన వెంటనే కుక్కలకు కుటుంబ సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలను ప్రారంభిస్తామన్నారు. చెత్త వాహనాలు మరమ్మతులు వేగవంతం చేస్తామన్నారు. రహదారులపై దుకాణం ఏర్పాటు చేసి, అద్దెలకు ఇస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దుకాణదారులు ఎవరికి అద్దె చెల్లించవద్దని సూచించారు. పారిశుద్ధ్య పనులు మరింత మెరుగుపరిచేందుకు మరో రెండు డోల్జర్లు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆడిసనల్ కమిషనర్ ఆర్ జి వి. కృష్ణ, ఎస్ ఈ ఎం. రాజ శేఖర్, ఈ ఈ లు శేశసాయి, సత్య నారాయణ, డి ఈ లు గిరి రాజు, మనోహర్ రెడ్డి, శ్రీ నివాస రెడ్డి, గంగాధర్, మేనేజర్ చిన్న రాముడు, డిప్యూటీ మేయర్ నాయకల్లు అరుణ, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బి.సిని మర్యాదపూర్వకంగా కలిసిన శాసన మండలి మాజీ ఛైర్మెన్

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** శాసన మండలి మాజీ ఛైర్మెన్ ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారుడు ఎం.ఎ షరీఫ్ గురువారంనాడు బనగానపల్లెలో రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమంపై వారిరువురు చర్చించారు.



మంత్రి బి.సితో ఎం.ఎ షరీఫ్

# స్కూల్ కాంప్లెక్స్‌ను కొనసాగించాలని డిమాండ్

■ మండల మీట్‌లో ఎంఈఓను నిలదీసిన సభ్యులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం ఇంగళదహాల్ ఉన్నత పాఠశాలకు ఉన్న స్కూల్ కాంప్లేక్స్‌ను కొనసాగించాలని డిమాండ్ చేస్తు మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణను సర్పంచ్‌లు కొత్తింటి వెంకటరెడ్డి,సధాకర్,వెంకటరామిరెడ్డి,ఎంపిటిసి సభ్యుడు మల్లికార్జునలు గురవారం మండల పరిషత్ సమావేశపు హాల్‌లో జరిగిన మండల మీట్‌లో నిలదిశారు.ఎంపీపీ నూర్జాహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఎంఈఓ సమావేశంలో మాట్లాడు తుండగా ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ గతంలో ఉన్న స్కూల్ కాంప్లేక్స్‌ను తోలగిస్తే పాఠశాలకు తాళం వేస్తామని హెచ్చరించారు.ఇదివరకే కాంప్లేక్స్‌ను కొనసాగించాలని జిల్లా విద్యాధికారిని,రాష్ట్ర కమిషన్‌ను కలిసినట్లు చెప్పారు.కాంప్లేక్స్ సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.సుళవాయి ఉన్నత పాఠశాలకు స్కూల్ కాంప్లేక్స్‌ను ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు ఎంఈఓకు,ఎంపిడిఓ విజయలలితకు వినతిపత్రం ఇచ్చార.స్కూల్ కాంప్లేక్స్ విషయం గురించి డిఈఓ దృష్టికి తీసుకెళ్తానని ఎంఈఓ వారికి చెప్పారు. హొళగుంద డణాపురం రోడ్డును మమ్మత్తును చేయాలని ఆర్‌అండ్‌బి జేఈ సాయి సురేశ్‌ను సభ్యులు డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించామని చెప్పారు.రోడ్డు పూర్తీగా దెబ్బతినడంతో ప్రయాణం నరకయాతనంగా మారిందని కనీసం గుంతలను పూడ్చాలని కోరగా ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.



ఎంఈఓ సత్యానారాయణను నిలదిస్తున్న ప్రజాప్రతినిధులు

మండలంలోని సమ్మతగేరి స్టోరేజ్ ట్యాంక్ నుండి గ్రామాల వారిగా మంచి నీటి సక్రమంగా చేయాలని,ట్యాంక్ దుస్థితి గురించి గ్రామ సర్పంచ్‌రాలు శోభ ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రాంనీలాకు వినతిపత్రం ఇచ్చారు.హొళగుంద ఇతర గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారించాలని,అదనంగా ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌ను నిర్మించాలని జేఈని కోరారు.రైతులకు పంటల భీమా,రైతు భరోసా అందించాలని వ్యవసాయాధికారి ఆనంద్ లోకదల్‌ని సర్పంచ్‌లు కోరారు.రబీకి పంటల భీమా వర్తింపుకు రైతుల ద్వారా కాకుండా ప్రభుత్వమే డబ్బులు కట్టాలన్నారు.సమావేశంలో వివిధ శాఖాల అధికారులు,సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు,గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 50 బాక్సుల అక్రమ మద్యం స్వాధీనం



**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని కప్పట్రాళ్ల శివారులో గురువారం ఉదయం 50 బాక్సులు (2 లక్షలు) విలువ గల కర్నాటక మధ్యం దేవనకొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వివరాల మేరకు కర్నాటకకు చెందిన బొలేరో వాహనంలో కర్నాటక మధ్యం వెళుతుందన్న సమాచారంతో కప్పట్రాళ్లలో పికెటింగ్ విధులలో ఉన్న కానిస్టేబుల్ ఈశ్వర్ తన తోటి కానిస్టేబుల్‌తో కలిసి వెంబడించారు.అయితే తమ వాహనాన్ని పట్టుకునేందకు వస్తునారని తెలుసుకున్న మధ్యం సరఫరా ముఠా కానిస్టేబుల్ ఈశ్వర్‌ను తన వాహనంతో ఢీ కొట్టేందుకు ప్రయత్నించారని తప్పించుకున్న ఈశ్వర్ చాకచక్యంగా ఆ వాహనాన్ని అడ్డుకొని నియంత్రించినట్లు సమాచారం.అయితే వాహనాన్ని నిలిపిన నిందితులు పరారీ కావడం జరిగిందని తెలుస్తోంది.వాహనంలో కర్నాటక మధ్యం ఉందన్న విషయాన్ని దేవనకొండ సిఐ వంశీనాథ్‌కు తెలుపడంతో తన సిబ్బందితో కలిసి మధ్యం తరలిస్తున్న బొలేరో వాహనాన్ని అదుపులోకి తీసుకుని అందులో ఉన్న 50 బాక్సుల అక్రమ మధ్యాన్ని స్వాధీనం చేసుకొని స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.

# డివైడర్‌ను ఢీకొని ద్విచక్ర వాహనదారులకు తీవ్రగాయాలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** మండల కేంద్ర మైన వెల్దుర్తి రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై సైడ్ డివైడర్‌ను ఢీకొని ద్విచక్రవాహనదారులకు తీవ్ర రక్తగాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే డోన్ పట్టణానికి చెందిన హుస్సేన్, వినోద్‌లు ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై కర్నూలుకు పనిమీద వెళ్తుండగా ఈ సంఘటన జరిగినట్లు సమాచారం. ఇందులో హుస్సేన్ తలకు తీవ్రరక్తగాయం, కుడి కాలు విరిగినట్లు, వినోద్‌కు గాయాలైనట్లు 108 సిబ్బంది పేర్కొన్నారు. హైవే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.





తీవ్రంగా గాయపడిన హుస్సేన్, వినోద్‌లు

# జాతిపితాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



గాంధిజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అహింసే ఆయుధంగా శాంతిమార్గంలో పోరాటాలు చే స్తు స్వాతంత్ర్య తెచ్చేందుకు తెల్లవారిని తరిమి కొట్టిన జాతిపిత మహాత్మగాంధీని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రైతు సేవా సంఘం గౌరవ అధ్యక్షులు మోమిన్ మునీర్ బాష, రైతు సేవా సంఘం నాయకులు బైరాపురం రహంతుల్లా, బైరాపురం మహబూబ్ బాషలు అన్నారు. గురువారం గాంధిజీ వర్ధంతిని పుర స్కరించుకొని నంద్యాల టర్నింగ్ లోని రైతు సేవా సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసను ఆయుధంగా చేసుకొని శాంతియుతంగా పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన మహనీయుడు గాంధిజీ అని అన్నారు. గాంధిజీ కలలు కన్న కలలను నెరవేర్చేందుకు ఆయన చూపిన మార్గంలో నడుస్తు గాంధీని ఆదర్శంగా తీసుకొని నవసమాజ నిర్మాణానికి పాటుపడా లన్నారు. ఈ కార్యక్రమంలో ఇమామ్, టైగర్ బాబు, అసదుల్లా, షరీఫ్, శిఖామణి, ఇబ్రహీం, శేఖర్, మాబాష, అక్బరుద్దీన్, మాలిక్, లింగమూర్తి, రసూల్, సలాంఖాన్, అన్వర్, షరీఫ్, రహమత్‌ఖాన్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బర్మాసెల్ సంఘటనలో కేసు నమోదు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల రైల్వేస్టేషన్ సమీపంలోని బర్మాషెల్ వీధిలోని బాధితుడు గోనెగండ్ల ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మూడవ పట్టణ పోలీసులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గోనెగండ్ల ప్రభాకర్ బర్మాషెల్ వీధిలో 10 సెంట్ల స్థలాన్ని 16 ఏళ్ల క్రిందట కొనుగోలు చేసి ఇంటిని నిర్మించుకొని ఉంటున్నట్లు బాధితుడు ఫిర్యాదులో తెలిపారని పోలీసులు అన్నారు. బుధవారం నంద్యాలలోని లింగమయ్య, సయ్యద్ ఆలీ, బత్తు కిషోర్, బుర్ర నరసింహులు, అన్నపురెడ్డి శ్యాంసన్‌లు ప్రభాకర్ ఇంటి వద్దకు బుల్డోజర్‌తో తప్పుడు పత్రాలు తీసుకొని వచ్చి స్థలం తమదేనని ఖాళీ చేయాలని గొడవపడి భయబ్రాంతులకు గురి చేసినట్లు ప్రభాకర్ ఫిర్యాదు చేశారని, ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



స్థలం వద్ద బాధితులు (ఫైల్‌ఫోటో)

# పార్టీ పూర్వవైభవం కొరకు కృషి చేస్తా...

## వైకాపా డోన్ నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులుగా ఎన్నికైన రాజా మురళీకృష్ణ



**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాబోయే రోజులలో నియోజకవర్గంలో వైయస్ఆర్‌సిపికి పూర్వవైభవం తీసుకొచ్చేం దుకు తనవంతు కృషి చేస్తానని వైయస్ఆర్‌సిపి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజా మురళీకృష్ణ అన్నారు. గురువారం రాజాము రళీకృష్ణ ఒక ప్రకటనలో మాట్లాడుతూ తనపై నమ్మకంతో, నియోజకవర్గ వైయస్ఆర్‌సిపి వాణిజ్య విభాగం అధ్యక్షులుగా తనను ఎంపిక చేయడంతో పార్టీ అభ్యున్నతి కొరకు కష్టపడేందుకు మరింత భాద్యత పెరిగిందన్నారు. తనకు అప్పగించిన బాద్యతలను సక్రమంగా నిర్వర్తించి, పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉంటానని, అలాగే తనను ఎంపిక చేసినటువంటి మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

**నియోజకవర్గ స్థాయిలో ఆయా విభాగాలకు ఎంపికైన ప్యాపిలి మండల నాయకులు ః-** ప్యాపిలి మండలం నుండి వైయస్ఆర్‌సిపి ఆయా విభాగాలకు సంబందించి డోన్ నియోజకవర్గానికి ఆరుగురిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అందులో ప్యాపిలి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులుగా ఉన్న రాజా మురళీకృష్ణ వైయస్ఆర్‌సిపి డోన్ నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులుగా, రైతు విభాగం అధ్యక్షులుగా పెద్దపూదిళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కమతం భాస్కర్‌రెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షులుగా బోరెడ్డి రామచంద్రారెడ్డి, పంచాయితీరాజ్ విభాగం అధ్యక్షులుగా నేరేడుచెర్ల చంద్రశేఖర్‌రెడ్డి, స్టూడెంట్ విభాగం అధ్యక్షులుగా ఊటకొండ షాబోలు ప్రకాష్‌రెడ్డి, ఇంటెలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులుగా జలదుర్గం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి శ్రీనివాసులను నియమింపబడ్డారు. అనంతరం వీరు మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిగారికి, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బాల ఆంజనేయస్వామి ఆలయ జీర్ణోద్ధరణకు తరలిరండి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 1వ వార్డులో వెలసిన శ్రీశ్రీశ్రీ బాల ఆంజనేయ స్వామి ఆలయ జీర్ణోద్దరణకు భక్తాదులు భారీగా తరలిరావాలని గ్రామపెద్దలు మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పూజాది కార్యక్రమాలు ఉదయం 8ః30గంటలకు శ్రీగణపతి పూజ, పంచగవ్యమేళనం తదుపరి శ్రీగణపతి పూజ, పుణ్యాహవాచనం, మాతృక పూజనం, రిత్విక్ వరణం, పంచగవ్య మేళనం, అనంతరం కలశస్థాపనం ప్రధాన దేవత ఆవాహనం నవగ్రహ పూర్వక వాస్తు పరివార దేవత అవాహనం తదుపరి పంచామృత అభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకం, మన్యు సూక్త పారాయణం, అగ్ని ప్రతిష్టాపనం, లక్ష్మీగణపతి హోమం, నవగ్రహ హోమం, మన్యుహవనం, కళాన్యాస హవనం, పరివార దేవత హవనం, బలిహరణం, పూర్ణాహుతి హవనం, కళాన్యాస ఆవాహన, మహామంగళ నీరాజనం, కలశ ఉద్వాసనం మార్జన వేద ఆశీర్వచన, తీర్థప్రసాద వితరణ స్వస్తితో పూజా కార్యక్రమాలు ఘనంగా ముగియడం జరుగుతుందని బొమ్మన దశరథరామిరెడ్డి తెలియజేశారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో విచ్చేసి భగవంతుడి కృపకు పాత్రులుకాగలరని కోరారు.



# మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి



సాత్రి రామచంద్రుడు

**అవుకుమేజర్,న్యూస్‌:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ నందు జరుగు మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగలు ఇతర ఉప కులాలు లక్షలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎం.ఆర్.పి.ఎస్ అవుకు మండల అధ్యక్షులు సాత్రి రామచంద్రుడు మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం శ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి ఆదేశాల మేరకు అవుకు మండలంలోని రామాపురం , చెర్లోపల్లెలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిధిగా భారత ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోదీ హాజరవుతున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాడు దళితులకు రిజర్వేషన్లు కోరుకోవడం ఎంత న్యాయమైనదో దళితుల్లో ఉన్న ప్రతి ఉప కులానికి వారివారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్ ఫలాలు దక్కేలా ఎస్సీ వర్గీకరణ జరగాలని నేడు ఎం.ఆర్.పి.ఎస్ కోరుకోవడం కూడా అంతే న్యాయమైనదని తెలిపారు. షెడ్యూలు కులాలు ఎ.బి.సి.డి రిజర్వేషన్లును సాధించుకునే సమయం ఆసన్నం అయ్యిందని మాదిగల చిరకాల ఆకాంక్ష 29సంవత్సరాల సుదీర్ఘ పోరాటం నెరవేరబోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం ఎం.ఎస్.పి అద్యక్షులు మద్దిలేటి మాదిగ, మండల ఉపాద్యక్షులు మిద్దె శ్రీనివాసులు, జయరాముడు, అల్లూరు మద్దిలేటి, ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాగ్దానాలు అమలు చెయ్యలేక చంద్రబాబు వంచన



విలేఖర్లతో మాట్లాడుతున్న బుట్టారేణుక

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి** ఎన్నికల వాగ్దానాలు అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రజలను వంచనకు గురిచేస్తున్న చంద్రబాబు మోసాల మాటలతో మభ్యపెట్టడం జరుగుతూ వస్తుందంటూ కర్నూలు మాజీ ఎంపి ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టారేణుక దుయ్యబట్టారు. గురువారం అమె విలుఖర్లతో వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతూ కూటమి పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలు అమలు చెయ్యలేక 9 నెలులగా కాలయాపన చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు.
2019 నుండి 2024 వరకు ప్రజలకు ఇచ్చిన మాటప్రకారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెండున్నరేళ్లు కరోనా వెంటాడి ఆర్థిక వ్యవస్థ చిన్నాబిన్నం అయినా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించారని గుర్తచేశారు. వ్యవస్థలు తీసుకొచ్చి విద్య , వైద్యం అందించే చర్యలు చేపట్టారని మెడికల్‌కళాశాలలు , నాడు- నేడు తో వైద్యశాలలు, పాఠశాలలు అభివృద్ధిచేసిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. 40 ఏళ్ల సుదీర్ఘరాజకీయ అనుభవజ్ఞుడు అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1.19 లక్షల అప్పులు చేసి వాటిని ఎందుకు ఉపయోగించారో రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నీతిహాయోగ్ 13 వ ర్యాంకు జగనన్న పాలనలో ఉంది.. అదే ర్యాంకు ఇప్పుడు కొనసాగుతుంది అంటే నేడురెండున్నరేళ్లు కరోనా కష్టాలు కూడా ఆ ర్యాంక్ సాదిస్తే నేడు అలాంటి కష్టాలు లేకున్నా కూడా 40 ఏళ్ల రాజకీయ చరిత్ర, 14ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న అనుభవం ఉన్న చంద్రబాబు పాలనలో ర్యాంకు ఎందుకు అక్కడనే నిలుచుందో అర్థం కావడంలేదన్నారు. నాడు జగనన్న పాలనతో రాష్ట్ర శ్రీలంక అవుతుందని నేటి ముఖ్యమంత్రి, డిసిఎంలు దుష్ప్రచారం చేపట్టారు. నేడు దావూస్ వెళ్లి రాష్ట్రానికి ఏమి సాదించుకువచ్చారని ఎద్దేవ చేశారు. తొమ్మిది నెలులగా అదికారంలోకి వచ్చిన కూటమి పాలకులు ఇంకా జగనన్న జపం చేస్తున్నారే తప్ప ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై ద్యాస పెట్టడం లేదన్నారు. జగనన్నపై కూటమి పాలకులు వేస్తున్న నిందలు అన్నీ అపద్దం అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యకుండా ఓ ముఖ్యమంత్రి హోదాలో మోసాలు చెయ్యాలనే ఆలోచనలో పుట్టిన మాటలు జగనన్నపై నిందలుకాదా అని ప్రశ్నించారు. హామీలు అమలు చేసి ప్రజలు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగ పరచాలని హితవు పలికారు. ప్రజలు అందరూ మీ మాటలను , చేతలను చూస్తున్నారని ఇక అపద్దాలు, అబాండాలు మానుకుని పాలనపై దృష్టి పెట్టి రాష్ట్రాన్ని , ప్రజలను ఆదుకునే విధానాలకు వెళ్లాలంటూ సూచించారు.

# భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి : తహసీల్దార్ ఉమారాణి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్ ఉమారాణి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కొలను భారతిలో ఫి బ్రవరి 2న జరిగే వసం త పంచమి వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉందని, వారికి సరిపడ సౌక ర్యాలు కల్పించాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. గురువా రం సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, దేవస్థానం చైర్మన్ వెంకట నాయుడు, అధికారులతో కలిసి కొలను భారతి క్షేత్రాన్ని సందర్శించా రు. తహసీల్దార్ ఉమారాణి ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పా టు చేయాలని అన్నారు. ఈ వసంత పంచమి వేడు కలకు ప్రత్యేక అతిథులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వారికి సరిపడా వసతులను కల్పించు కో వాలని వివరించారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, సిబ్బంది ఉన్నారు.

# విజన్ 2047 పేరుతో కలల రాజ్యంలో చంద్రబాబు

- సెకి ఒప్పందాలను రద్దు చేయాలి
- సూపర్ సిక్స్ పథకాలు గాలికి వదిలేసిన వైనం
- విద్యుత్ చార్జీలు పెంపు, స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలి
- సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎంఏ గఫూర్



జీపు జాతను ప్రారంభిస్తున్న సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎంఏ గఫూర్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఏపీలో విజన్ 2047 పేరుతో రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు కలల రాజ్యాన్ని తెస్తున్నాడని సీపీఎం కేంద్రకమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎంఏ గఫూర్ తీవ్రంగా విమర్శించారు. ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సీపీఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా గురువారం సీపీఎం జీపు జాతను నంద్యాల గాంధీచౌక్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ నెల్లూరులో జరుగుతున్న సీపీఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జీపు జాతాలు నెల్లూరుకు బయలు దేరుతాయని అన్నారు. వైజాగ్ నుంచి విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడాలని, కడపలో స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని, నంద్యాల నుంచి విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్లతో జీపుజాతలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను, సెకీ ఒప్పందాలను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాల అమలు చేయడం ఇప్పట్లో సాధ్యం కాదని ముఖ్యమంత్రి పథకాలను గాలికి వదిలేసారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్లపై బోగసని, ప్రజలుపై విద్యుత్ చార్జీల భారాలు పడుతాయని చెప్పిన చంద్రబాబు, లోకేష్‌లు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేస్తున్నారని, ప్రతి ఇంటికి, రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని అన్నారు. గ్రీన్ ఎనర్జీ ఏర్పాటులో రూ.1,750 కోట్లు అవినీతి జరిగిందని ఎఫ్‌బీఈఐ చెప్పినప్పటికీ రద్దు చేయడం లేదని అన్నారు. విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు నాగరాజు, ఏసురత్నం, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.
జీపుజాత : నంద్యాల జిల్లా కేంద్రం గాంధీ చౌక్ నుంచి జీపు జాత ప్రారంభమై పాణ్యం, బనగానపల్లె, కోవెలకుంట్ల, దొర్నిపాడు, ఆళ్ళగడ్డ, చాగలమర్రి మీదుగా ప్రొద్దుటూరు వరకు జాత సాగుతుందని, అక్కడ రాత్రి బస అనంతరం 31వ తేదీ ఉదయం మైదుకూరు, బద్వేల్ మీదుగా నెల్లూరుకు ఫిబ్రవరి 1వ తేదీ చేరుకుంటుందని సీపీఎం నాయకులు తెలిపారు.

# రాబోయే భవిష్యత్తు వృత్తి విద్యా కోర్సులదే



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ హిమ కామాక్షి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** వృత్తి విద్యా కోర్సులను అభ్యసించడం ద్వారా భవిష్య త్తులో ఉన్నత ఉద్యోగా లు లభిస్తాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అ న్నారు. వృత్తి విద్యా కోర్సుల క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా స్థానిక ఆంధ్రప్రగతి బ్యాంక్ శాఖను గురువారం విద్యార్థులతో కలిసి సందర్శించారు. బ్యాంక్‌లో నిత్యం జరిగే లావాదేవీల గురించి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా శిక్షకులు వెంకటరమణ, హుసేన్‌వలి, బ్రాంచ్ మేనేజర్ హరీష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వకృత్వ పోటీల్లో గురురాజా విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న పి.షేక్షావలిరెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా స్థాయిలో నంద్యాల ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ వారు నిర్వహించి న వక్తృత్వ పోటీ ల్లో గురురాజా ఇంగ్లీష్ మీడి యం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల డైరెక్టర్ పి.షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నంద్యాల ఐఎంఏ ఆర్గనైజర్ వారు జిల్లా స్థాయిలో 8,9,10తరగతుల బాలికలకు ప్రత్యేకంగా డిగ్నిటీ ఆఫ్ గర్ల్స్ అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారని అన్నారు. ఈ పోటీల నందు ఇంగ్లీష్ విభాగంలో కాత్యాయిని ప్రథమ స్థానం, హన్సికరెడ్డి ద్వితీయ స్థానం, తెలుగు విభాగంలో నిహారిక ద్వితీయ స్థానం సాధించారని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు రామకృష్ణా విద్యాసంస్థల అధినేత పి.రామకృష్ణారెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్‌రావు, స్టేట్ ఐఎంఏ ఫాస్ట్ ప్రసిడెంట్ డాక్టర్ రవికృష్ణ, గైనకాలజిస్టులు డాక్టర్ లక్ష్మి సౌజన్య, డాక్టర్ అరుణకుమారిలు బహుమతులు అందజేశారని తెలిపారు. విద్యార్థుల విజయానికి చక్కటి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అక్రమణకు గురైన పంచాయతీ రోడ్డు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్:** మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలోని కోసిగి గేరి కాలనీకి చెందిన వ్యక్తి రోడ్డును అక్రమించారు. ఈ రోడ్డుపై కట్ట నిర్మించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు కాలనీ వాసులు తెలిపారు. రోడ్డును అక్రమించుకోవడంతో ఇరుకుగా ఉండి గుంతలు గుంతలుగా పడ్డాయి. గత రెండు రోజులుగా క్రితం ఒక ఆటో బోల్తా పడింది. సుమారు 200 కుటుంబాల ప్రజలు ఆ రోడ్డుపై వెళ్లాలి. ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. కానీ రోడ్డు ఇరుక్కు కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామ న్నారు. తమ సమస్యలు సంబంధిత అధికారులకు తెలిపినా, పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తమ సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.



# జీవితంలో క్రీడలు చాలా ముఖ్యం

## - టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జీవితంలో క్రీడలు చాలా ముఖ్యమని నేటి సమాజంలో ఒత్తిడి, ఆందోళనలు జయించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ అన్నారు. గురువారం అయ్యలూరు మెట్ట సమీపంలో ఉన్న శ్రీసాయి శివరామ దేవస్థానం 24వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి (హోం టీమ్) కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడలు క్రీడా స్ఫూర్తితో ఆడాలని అన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన జట్లుకు మొదటి బహుమతిగా రూ.20,016, రెండవ బహుమతి రూ.15,016, మూడో బహుమతి రూ.10,016, నాలుగో బహుమతి రూ.6,016, ఐదవ బహుమతి రూ.4,016, ఆరో బహుమతి రూ.3,016 ఇవ్వనున్నట్లు పోటీల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిలింగేశ్వరరెడ్డి, ఆయూబ్, ఓబులేసు, చల్లా కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెండేయస్వామి గోపుర కలశ పూజలు ప్రారంభం

- మూడురోజులపాటు పూజా కార్యక్రమాలు
- స్వామివారి దర్శనానికి వస్తున్న నాయకులు



పూజలందుకుంటున్న మార్కెండేయస్వామి

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో వెలసిన శ్రీమార్కెండేయ దేవాలయ గోపుర కలశ పూజ కార్యక్రమాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ పూజ కార్యక్రమాలను మూడురోజులపాటు పద్మశాలి కులబాంధవులు ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుంది. అలాగే గురవారం తెల్లవారుజామున ఆలయంలో వేదపండితులు బురాద్రి వెంకటసుబ్బయ్యశాస్త్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరుగుతుంది. అభిషేకం, మహామంగళారతులు, గోపూజ, గంగపూజ, పుణ్య అవాసనం, దేవత కలశస్థాపన, నవగ్రహవాస్తు మంటపపూజ, అగ్నిప్రతిష్ట, గణపతిహోమం వంటి పూజలు నిర్వహించారు. మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్ళి పుట్టమట్టిని సేకరించి దేవాలయంలో నిర్వహించడం జరిగింది. అలాగే వేదమంత్రాలతో హోమం చేపట్టారు. సాయంత్రం జలాభివాసం, స్వంభుదీక్షాహోం, ప్రధాన దేవత మూల హోం చేపట్టారు. 2వ తేదీన గోపుర శిఖర కలశస్థాపన చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, మాజీ ఎంపి సంజీవ్‌కుమార్ హాజరవుతున్నట్లు పద్మశాలి కులసంఘం పెద్దలు తెలిపారు.



# ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం



కృష్ణమూర్తిని సన్మానిస్తున్న తహశీల్దార్, రెవెన్యూ అధికారులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎల్.నగరం గ్రామ రెవెన్యూ అధికారిగా కృష్ణమూర్తి విధులు నిర్వహిస్తూ, ఎల్.నగరం గ్రామ పంచాయితీ మజర గ్రామమైన పిక్కినివానిపల్లె బూత్‌లెవెల్ అధికారిగా (బిఎల్ఓ) ఉత్తమ అవార్డును విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రము నందు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేతులమీదుగా జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా అవార్డును అందుకోవడం చాలా గర్వించతగ్గ విషయమని తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ అన్నారు. గురువారం తహశిల్దార్ కార్యాలయంలో ఉత్తమ అవార్డు గ్రహిత కృష్ణమూర్తిని శాలువా, పూలమాలలతో రెవెన్యూ అధికారులతో కలిసి తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ ఆర్ఐ ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారులు బివి.రమణారెడ్డి, ఎల్లకృష్ణ, మౌలాలి, పద్మావతి, వాణి, ఉమ్మన్న, కెకె.మద్దిలేటి పాల్గొన్నారు.

# చాగలమర్రి మహిళ ( ముస్లిం)కు పీహెచ్డీ ప్రధానం



ఫిజియాలజీ ( మొక్కలు) పై అధ్యయనం చేసిన: ముల్లా, షేక్ ఆయుష బేగం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి లోని చిన్న మకానం వీధికి చెందిన ముల్లా షేక్. ఆయిషా బేగంకు కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరు నగరంలోని యూనివర్శిటి ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సస్, డైరెక్టర్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ వారు పిహెచ్డి డాక్టరేట్ను ప్రధానం చేశారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని స్థానిక శ్రీమహర్షి ఉన్నత పాఠశాలలో పూర్తి చేసి, ఇంటర్మీడియట్ విద్యను తిరుపతి పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో, అగ్రికల్చర్ బిఎస్ సి కర్నాటక రాష్ట్రం బెంగుళూరులోని ధార్వాడ్ యూనివర్శిటిలో, ఎంఎస్సి అగ్రికల్చర్, పి. హెచ్ బెంగుళూరు నగరంలోని గాంధీ కృషి విద్యానికేతన్, యూనివర్శిటిలో పూర్తి చేశారు. గాంధీ కృషి విద్యానికేతన్ యూనివర్శిటికి చెందిన ప్రొఫెసర్ డా.ఉమాశంకర్ ఆధ్వర్యంలో 2018 నుండి 2024 వరకు క్రాప్ ఫిజియాలజి(మొక్కలు ఏలా పనిచేస్తాయి. పర్యావరణానికి ఏలా స్పందిస్తాయో అధ్యయనం చేస్తుంది) అనే అంశంపై పరిశోధన నిర్వహించి. పూర్తి చేయడంతో ఆమెకు యూనివర్శిటి పి. హెచ్ అవార్డును ఆగస్టు 16, 2024న ప్రధానం చేసినట్లు తెలిపారు. ఆమే ఉన్నత విద్యను అభ్యసించిన కృషి విద్యానికేతన్ యూనివర్శిటిలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా ఉద్యోగం పొంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూనివర్శిటి స్నాత కోత్సవంలో పట్టాను పొందనున్నట్లు ఆమె తెలిపారు. పిహెడ్డి గౌరవ డాక్టరేట్ పొందిన ఆయిషాకు తల్లిదండ్రులు శ్రీమహర్షి కళాశాల కరస్పాండెంట్ ముల్లా మహబూబ్ బాష, ప్రిన్సిపల్ ఖమున్నీసా, వైఎస్సార్సిపి నాయకులు షేక్.బాబులాల్, ఎం.ఖాదర్బాష.. ప్రముఖ వ్యాపారవేత్త చక్రం సంస్థల అధినేత ముల్లా షబీర్ అహ్మద్ తో పాటు పలువురు అభినందించారు .

# నేటి యువత గాంధీజీ అడుగు జాడలో నడవాలి...



గాంధీ చ్రిత పటానికి నివాలు అర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** నేటి యువత మహాత్మ గాంధీ అడుగు జాడలో నడవాలని కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలక్యుర్తి తిక్కారెడ్డి, కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మహత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి టిడిపి నాయకులకుతో కలిసి నివాళుల ర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయులు అని కొనియాడారు. ఈ కార్ర్యకమంలో పార్టీ నాయకులు కే.నాగేంద్ర కుమార్, దా శెట్టి శ్రీనివాసులు, నవీన్,తిరుపాలు బాబు, బొగ్గుల ప్రవీణ్ , సత్రం రామక్రిష్ణుడు, ధరూర్ జేమ్స్, హనుమంతరావ్ చౌదరి, బేతం క్రిష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రజలను మోసగించారు : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలముందు ఇచ్చిన వాగ్దానాల ను అమలు పరచకుండా ప్రజలు మోసం చేశారని, మాట తప్పినందుకు పాలించే అర్హత లేదని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొ న్నారు. గురువారం మంత్రాల యం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబు తన ప్రసంగాలను జగనన్న సంక్షేమ పథకాలు ఇస్తున్నప్పుడు ఆంధ్ర రాష్ట్రం మరో శ్రీలంక అవుతోందని, భవితకు భరోసా, బాబు షూరిటీ, జాబ్ గ్యారంటీ అంటూ, సూపర్‌సిక్స్ మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన బాబు ఇప్పుడు సూపర్ సిక్స్ అంటే భయమేస్తుందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించి అభివృద్ధి చేస్తారని చెప్పి, నేడు అభివృద్ధికి తూట్లు పొడుస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వ ం ం త్రి నారాలోకేష్ ఆవేశ పూరిత మాటలతో రెచ్చగొట్టే రెడ్ బుక్ అంటూ యువతను పెడదోవ పెట్టారని గుర్తు చేశారు. పింఛన్ల కోసమే దాదాపు 1.19లక్షలకోట్లు అప్పులు తీసుకురావడం జరిగిందన్నారు. పెన్షన్ పెంపు అంటే సర్టిఫికెట్లు వెర్ఫికేషన్ అంటూ పెన్షన్లు తొలగించడం బాబుకే సాధ్యమన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేస్తే, తన మనుషులకు అమ్ముకోవడమే సంపద సృష్టి హెద్దేవా చేశారు.విద్యుత్ చార్జీలను పెంచను అని చెప్పి ప్రజలపై విద్యుత్ భారం మోపారని ఆరోపించారు. ముందుగా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నాయకులతో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి, జిల్లా కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, భీమ్‌రెడ్డి, సోషల్ మీడియా విద్యార్థినాయకులు ఎల్లప్ప, హనుమంతురెడ్డి, గౌతమ్, మహబూబ్, బూదూరు జక్కయ్య, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాంకో సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




రోగులకు మందులను అందిస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలంలోని పెట్నికోట గ్రామంలో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి ఆదేశాల మేరకు క్షయవ్యాధి నిర్మూలన దిశగా ప్రచారం కార్యక్రమంలో భాగంగా రాంకో సిమెంట్ యాజమాన్యం వారు గురువారంనాడు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పెట్నికోట గ్రామంలోని సచివాలయంలో డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 123 మంది రోగులు వైద్య సేవలు వినియోగించుకున్నారు. రోజులకు రెండు నెలలకు సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్లు తెలిపారు. ఆరోగ్యంపట్ల తీసుకోవలసిన పలు జాగ్రత్తలను రోగులకు సూచించారు. వ్యాధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైన్స్ జి.ఎం అజ్మల్ అహ్మద్, మైన్స్ డీఎం నాయుడు, నరేష్, డాక్టర్ శశిధర్, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు రూ.1.16 కోట్లు మంజూరు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలోని బీసీ వర్గాలకు సబ్సిడీ రుణాలను మంజూరు చేయడానికి ప్రభుత్వం రూ.1.16 కోట్లు మంజూరు చేసిందని ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు గురువారం తెలిపారు. మండలానికి 55 యూనిట్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఇందులో రూ.58 లక్షలు సబ్సిడీ పోగా మిగిలిన రూ.58 లక్షలు బ్యాంక్ రుణం అందిస్తుందని అన్నారు. ఉయ్యలవాడ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌కు 9 యూనిట్లు, ఆళ్ళగడ్డ బ్యాంక్‌కు 7 యూనిట్లు, నొస్సం బ్రాంచికి 8 యూనిట్లు, కెనరా బ్యాంక్ సంజామలకు 7 యూనిట్లు, కరూర్ వైశ్య బ్యాంక్ మాయలూరుకు 4 యూనిట్లు, ఆళ్ళగడ్డ స్టేట్ బ్యాంక్‌కు 8 యూనిట్లు, స్టేట్ బ్యాంక్ అల్లూరుకు 5 యూనిట్లు, యూనియన్ బ్యాంక్ కోవెలకుంట్లకు 7 యూనిట్ల చొప్పున మంజూరు అయ్యాయని అన్నారు. అర్హత, ఆసక్తి గల బీసీ వర్గాలకు చెందిన వారు జనవరి 30 వ తేదీ నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు సచివాలయాలు, ఈ-సేవా కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 8 వ తేదీ నుంచి 11వ తేదీ వరకుబ్యాంక్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

సూర్య



# హామీలు అమలు చేయని చంద్రబాబు గద్దె దిగాలి



మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని ముఖ్యమంత్రి చంద్రబాబు గద్దె దిగాలని తాలుకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్రం అప్పుల ఊబిలో ఇరుక్కుపోయిందని సంక్షేమ పథకాలు ఇవ్వలేనని ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు. ఎప్పుడు తాను ఆనవాయితీగా చెప్పే అబద్ధాలు చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో టిడిపి పాలన దారుణంగా ఉందన్నారు. రైతులను దగా చేశారని, మహిళలను దగా చేశారనిఅర్హులైన వారికి కూడా పెన్షన్లు కట్ చేశారన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి టిడిపి కార్యకర్త, ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి ఇవ్వడం జరుగుతుందని ఇవ్వకుంటే నిలదీయాలని చెప్పడం జరిగిందన్నారు. సంపద సృష్టిస్తామన్నారు ఎక్కడ అని ప్రశ్నించారు. భూ దోపిడీలు పెరిగిపోయాయని ఇసుక ఎక్కడ ఫ్రీగా దొరకడం లేదన్నారు. నియోజకవర్గంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉన్నాయన్నారు. పోలీసులు నిస్సహాయులుగా చూస్తున్నారన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే వైసిపి ప్రభుత్వ బకాయిలపై ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారన్నారు. వైసిపి ప్రభుత్వ బకాయిల గురించి చెప్పిన మీరు మీరు ఇవ్వాల్సిన బకాయి లు చెల్లించాలన్నారు. ఎమ్మెల్యే పేరు చెప్పే దందా చేస్తున్నారని దానిపై డిబేట్‌కు తాను సిద్ధమన్నారు. టిడిపి ప్రభుత్వం కాకమ్మ కబుర్లు చెప్పడం మానుకోవాలని ప్రజలకు ఇచ్చిన హామీల పై చిత్తశుద్ధి చూపాలన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం




మొదటి బహుమతి అందజేస్తున్న టిడిపి నాయకులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని బుగ్గ రస్తాలో గల రజమ్మ గారి క్రీడా మైదానంలో జరిగిన తాలుకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు గురువారం బహుమతులను అందజేసారు. చివరి రోజు ఆళ్ళగడ్డ,చాగలమర్రి జూనియర్ యంగ్‌స్టర్స్ జట్ల మధ్య జరిగిన తుదిపోరులో ఆళ్ళగడ్డ జట్టు 10 ఓవర్లలో 104 పరుగులు చేయగా తరువాత బ్యాటింగ్ చేపట్టిన చాగలమర్రి జట్టు 58 పరుగులకు అలౌటైంది. విజేతగా నిలిచిన ఆళ్ళగడ్డ జట్టుకు టిడిపి నాయకులు,దాత ఆలంసాగారి మౌళాలి మొదటి బహుమతి రూ 20 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన చాగలమర్రి జట్టుకు రూ 10 వేలు తౌఫిక్,ముస్తాక్ లు,మూడవ బహుమతి రూ 5 వేలు సంయుక్త విజేతలైన చాగలమర్రి,మూడురాళ్ళపల్లె జట్లకు దాత సలీంలు అందజేసారు. కార్యక్రమంలో పీడీ దాదాపీర్, టీడీపీ నాయకులు విద్యాకమిటీ చైర్మన్ జల్సా గౌస్,అబ్దుల్లా,జిలేభి షరీఫ్,మగ్బుల్,నిర్వహకులు దాదాపీర్,అల్తాఫ్,రఫి తదితరులు పాల్గొన్నారు.

# జీవో 117 ఉపసంహరణపై ఆమోదయోగ్య పరిష్కారం చూపాలి

**- క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు, సంఘాల అభిప్రాయం తీసుకోవాలి**

**- జనవరి 9న ఇచ్చిన మేమో ప్రకారమే తరగతుల విలీనం జరపాలి..ఎస్టీటీఎఫ్ డిమాండ్**




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** 117 జీవో ఉపసంహరణ అంశంపై క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నుండి అభిప్రాయ సేకరణ చేసిన తర్వాతే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచించాలని షెడ్యూల్డ్ ట్రైబ్స్ టీచర్స్ ఫెడరేషన్(ఎస్టీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోర్ల సుధాకర్, కాలంగిరి కుమార్‌లు అన్నారు. స్థానిక ఎస్టీటీఎఫ్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీ చట్టంపై కూడా క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల, సంఘాల అభిప్రాయాలను సేకరించాలని ఆయన సూచించారు. 1 కి.మీ పరిధిలో మాత్రమే ఉండే 3,4,5 తరగతులను ఎస్.ఎం.సి ఆమోదంతో ప్రతిపాదిత ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయాలని దానికి విరుద్ధంగా 2,3 కి.మీ పైనున్న పాఠశాలల్లోని 3,4,5 తరగతులను విలీనం చేయకూడదన్నారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయనిచోట బేసిక్ ప్రైమరీ స్కూల్ (1-5 తరగతులు)ను యధావిధిగా కొనసాగించాలన్నారు. విద్యార్థుల సంఖ్య 31 నుండి 59 ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను 3 కి.మీ పరిధిలో ఉన్నత పాఠశాల అందుబాటులో లేని సందర్భంలో వాటిని అలాగే కొనసాగిస్తూ వాటిల్లో స్కూల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. అధికారులు పాఠశాలల విలీన ప్రక్రియను జనవరి 9న ఇచ్చిన మెమో ప్రకారమే జరపాలని మెమోకు భిన్నంగా, విద్యా హక్కు చట్టానికి భిన్నంగా చేయరాదన్నారు. మెజారిటీ ఉపాధ్యాయుల కోరిక మేరకు ఉపాధ్యాయ బదిలీలలో కనిష్ఠంగా 'జీరో సర్వీసును,గరిష్ఠంగా 8అకాడమిక్ సంవత్సరాలు' ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ధరణి ఉపేంద్ర, కార్యదర్శి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు నాగరాజు,ఉపాధ్యక్షులురాము పాల్గొన్నారు.

# పనికి తగిన కూలీ అందిస్తాం



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో మణిమంజరి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రతి ఉపాధి కూలీకి పనికి తగిన కూలీ డబ్బులు అందజేస్తామనిఎంపీడీవో మణిమంజరి అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని గ్రామ శివార్లలో జరుగుతున్న ఉపాధి పనులకు ఎంపీడీవో మణిమంజరి పరిశీలించారు. ఏ పనులు చేస్తున్నారు. ఎప్పటి నుంచి చేస్తున్నారు. ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి పనులు కల్పిస్తున్నాము ఎవ్వరు బతుకు తెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ల వద్దు అని కూలీలను కోరారు. అలాగే వలసలు వెళ్లితే అక్కడ జరిగే ఇబ్బందులను గురించి కూలీలకు వివరించారు. అక్కడ వచ్చే కూలీ డబ్బులే ఇక్కడ కూడా వస్తాయని వలసల వల్ల మీపిల్లల చదవు దెబ్బతింటుందని మీ పిల్లల భవిష్యత్ కోసమైనా ఆలోచించాలని కోరారు. అలాగే గ్రామాలలో ఉపాధిపనులు చేస్తే రోజుకు రూ.300 కూలీ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి అనంతశయనా, ఎపీవో మహమ్మద్ బాషా, ఫీల్డ్ అసిస్టెంట్ రఫీక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెళ్లి ఎంపీ ఎమ్మెల్యేని కలవండి ..

**డిజైన్లు మార్చమని చెప్పడానికి మీరెవరు..?**

**నేషనల్ హైవే పిడి పద్మ**



రైతులతో మాట్లాడుతున్న పీడీ పద్మ



రిలే నిరాహార దీక్షలు చేపట్టిన వారికి నచ్చ చెబుతున్న ఎస్సై సురేష్ బాబు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు చెలిమిల్లగ్రామాల మధ్యన వెళుతున్న జాతీయ రహదారి 340 సి వెళ్తుంది అయితే అక్కడ నిర్మిస్తున్న అండర్ పాస్ వంతెన ఎత్తు పెంచాలని లేదా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని చెలిమిళ్ళ, లింగాల, పాములపాడు రైతులు గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు మధ్యాహ్నం సమయంలో ఎస్సై సురేష్ బాబు, ఎమ్మార్వో సుభద్రమ్మ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న వారిని అధికారులతో మాట్లాడము ఇక్కడ సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు పంపించామన్నారు. అక్కడితో రైతులు ప్రజలు దీక్షలు విరమించారు సాయంకాలం నేషనల్ హైవే పిడి పద్మ అక్కడికి చేరుకొని మీరు చెప్పినట్లు డిజైన్ మార్చడం కుదరదు ఇక్కడ ఎంత ట్రాఫిక్ వెళుతుంది అని చెప్పడానికి మీరెవరు ఇక్కడ ఏం వేయాలో మాకు తెలుసు అన్నారు అండర్ పాస్ వంతెన నాలుగు మీటర్లు సరిపోతుంది అన్నారు సర్వీస్ రోడ్లు కావాలంటే ఎంపీ ఎమ్మెల్యేల ద్వారా లెటర్లు పంపించాలని పనులు ఎన్ని రోజులు అడ్డుకుంటారు నాలుగు మీటర్లు వంతెన సరిపోతుంది పోయిన ఏడాది నవంబర్ లో వినతి పత్రం ఇచ్చినప్పుడే ఈ మాట చెప్పొచ్చు కదా అని రైతులు పీడిని ప్రశ్నించారు లెటర్లు మాకిచ్చినంత మాత్రాన ఏమి అవ్వదని ఎంపీ ఎమ్మెల్యే ద్వారా లెటర్లు పంపిస్తే త్వరగా అయితాయని పెళ్లి వాళ్ళను కలవాలని అన్నారు. పనులైతే అడ్డుకోవద్దన్నారు సమస్య తీరేంతవరకు పనులు ఆపాల్సిందే అన్నారు రైతులు కేవలం రెండు గ్రామాల సమస్య కాదు అన్నారు రైతులు 20 గ్రామాల సమస్య అని పిడికి వివరించారు పిడి వెంట ఎస్సై సురేష్ బాబు ఉన్నారు.

# మహాత్ముని అడుగుజాడలలో నడుద్దాం..



**కల్లూరు మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి,రాయలసీమ శకుంతల అభిప్రాయ పడ్డారు. మహాత్మాగాంధీ 75 వ వర్ధంతి సందర్భంగా గురువారం అశోక్ నగర్‌లోని నిరాశ్రయా వసతి గృహంలో గాంధీజీచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసావాది అని శాంతి, సహనం, ఓర్పు గలవారని బ్రిటీష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారని అలాంటి మహనీయుల త్యాగాలను భారతజాతి ఎన్నటికీ మరువలేదన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ మేనేజర్ గోరంట్లలతాశ్రీ , నిరాశ్రయ మహిళలు పాల్గొన్నారు.

## ఎర్రగుడూరులో అండర్ పాస్ వంతెన వద్దు..

**మా గ్రామానికి అండర్ పాస్ వంతెన వద్దు అని చెప్పిన ప్రజలు**

**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని ఎర్రగుడూరు గ్రామంలో అండర్ పాస్ వంతెన నిర్మాణం వద్దు అని గ్రామస్తులు ఏకాభిప్రాయంతో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మకు చెప్పారు గ్రామంలో చాలా రోజులుగా భిన్నాభిప్రాయాలు వెల్లువడ్డాయి. మెజార్టీ ప్రజలు నేషనల్ హైవే డిజైన్ లో ఉన్నట్లు యధావిధిగా రోడ్డు వేయాలని మరికొందరు గ్రామంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిడి పద్మ గురువారం సాయంత్రం ఎర్ర గూడూరు గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులు అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు మెజార్టీ ప్రజలు ఏకాభిప్రాయంతో అండర్పాస్ బ్రిడ్జి లేకుండా నేషనల్ హైవే యధావిధిగా రోడ్డును నిర్మించాలని పీడిని కోరారు.

# క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** విద్యార్థి దశలో క్రమశిక్షణతో మెలిగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వాసవి విద్యాసమాజం గౌరవ అధ్యక్షుడు మురికి వేణుగోపాల్ తెలియజేసారు. చాగలమర్రి పట్టణం లోని శ్రీ వాసవి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు తమతమ సందేశాలు తెలియజేసారు. అనంతరం విద్యార్ధులు తమ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ ఆర్ఎస్ రమణ గుప్త,డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ రఘురామ్,కార్యదర్శి పుల్లారెడ్డి, సత్యనారాయణ,తొమ్మండ్రు విద్యా, సాగర్,విశ్రాంత ప్రిన్సిపాల్ పోలిశెట్టి,ప్రిన్సిపాల్ ఓబులేసు,షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం ఎందుకు

**-నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**నందికొట్కూరు, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వార్డుల్లో సమస్యలుంటే ప్రతి నెల మున్సిపల్ సాధారణ సమావేశాలు ఎందుకు నిర్వహించడం లేదని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రశ్నించారు. గురువారం జై కిసాన్ పార్కులో నిర్వహించిన నందికొట్కూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కౌన్సిలర్లు పలు సమస్యలను కౌన్సిల్ దృష్టి కి తీసుకొచ్చారు. కోటవీధికి దాదాపు ఐదు మాసాలుగా సమ్మర్ స్టోరేజ్ నీళ్ళు రాలేదని ప్రశ్నించారు. దీనికి అధికారులు సమ్మర్ స్టోరేజిలో నీటి నిలువలు తక్కువగా ఉన్నాయని సమాధానం ఇచ్చారు. సకాలంలో నీరు నింపలేకపోయారని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వెంటనే ఆ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పుడే ఇలాగుంటే వేసవిలో పరిస్థితి ఎలాగుంటుందో అర్థం చేసుకోవాలని కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి అన్నారు. సి ఎం ఎఫ్ ఎస్ చెల్లించిన బిల్లుల సమస్యను పరిష్కరించి త్వరగా ఎలక్ట్రికల్ పోల్స్ వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే కమిషనర్ ను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రనిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తారనే నమ్మకంతో ఎన్నుకుంటారని వారి నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచెయ్యాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్ సుధాకర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బేబీ, వైస్ చైర్మన్ యం. రబ్బాని, మున్సిపల్ కౌన్సిలర్ లు, డిఈ ఈ నాసీర్, ఏఈ దినేష్ కుమార్, ఆర్.ఓ మహబూబ్ భాష, పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ విన్నర్ వి. అజయ్ కుమార్



**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్ మీట్ సింగిల్స్ బ్యాడ్మింటన్‌లో ఏపీ స్టేట్ లెవెల్‌లో పాలిటెక్నిక్ కె.వి.సుబ్బారెడ్డి విద్యార్థి వి. అజయ్ కుమార్, విన్నర్ గా నిలిచాడు. కె.వి సుబ్బారెడ్డి విద్యా సంస్థ అధినేత అధినేత డాక్టర్ కె వి సుబ్బారెడ్డి, కర స్పాండెంట్స్ విజయలక్ష్మి, కెవి సుబ్బారెడ్డి పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, స్టేట్ బోర్డు టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రైనీ నిర్వహించిన ఈ క్రీడల్లో విన్నర్ ను అభినందించారు. రీజనల్ స్టేట్ ఫస్ట్ 2024 మీట్ విశాఖపట్నంలో నిర్వహించిన బ్యాట్మెంటన్ సింగిల్స్ లో స్టేట్ విన్నర్ గా విజయం సాధించాడు. గవర్నమెంట్ పాలిటెక్నికల్ స్టేట్ రీజినల్ నుండి క్రీడాకారులు కోకో, జావలి న్త్రో, ట్రిపుల్ జంప్ లో పాల్గొన్నారు. సింగిల్స్ బ్యాడ్మింటన్ విభాగం పోటీల్లో ఏపీ స్టేట్ లెవెల్ గా కేవీ సుబ్బారెడ్డి విద్యా సంస్థలు చెందిన విద్యార్థి మొదటి స్థానంలో నిలిచాడు. సింగిల్స్ బ్యాడ్మింటన్ లో ఫస్ట్ లెవెల్ కడప, సెకండ్ ప్రకాశం, థర్డ్ వెస్ట్ గోదావరి, ఫైనల్స్ గుంటూరుకు చెందిన బి. జాయ్ కుమార్ తో పోటీపడ్డాడు. బెస్ట్ ఆఫ్ త్రీ లో మొదటి రౌండ్లో 18 - 21, 21 -11, 21- 12, మొదటి సెట్స్ కోల్పోయిన వరుసగా రెండు సేట్స్ లో వి.అజయ్ కుమార్ ఫైనల్ విజయం సాధించాడు. ఈ స్పోర్ట్స్ మీట్ లో కెవి సుబ్బారెడ్డి కి చెందిన ఫిజికల్ డైరెక్టర్ నరసింహులు హాజరయ్యారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** బీసీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాలకు దరఖాస్తు ఆహ్వాని స్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓబిఎంఎంఎస్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన లబ్ధిదారులు ఆన్లైన్ ద్వారా 30 వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బీసీలకు,ఈబీసీలకు స్వయ ం ఉపాధి పథకాల కింద ఆర్థిక సహాయం అందజేయుటకు మూడు కేటగిరీలలో 52 యూనిట్లు మండలానికి బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ 50% బ్యాంకుల ద్వారా రుణం 50 శాతం రూపంలో సుమారు కోటి రూపాయలతో యూనిట్లు మంజూరు చేయడం జరిగినదని మొదటి క్యాటగిరీ కింద రెండు లక్షలు రెండవ క్యాటగిరి కింద రెండు నుంచి మూడు లక్షలు మూడవ క్యాటగిరి కింద మూడు నుంచి ఐదు లక్షల వరకు యూనిట్ విలువ ప్రతిపాదించడం జరిగినదని కావున అర్హులైన వారు గ్రామ వార్డు సచివాలయాలు లేదా మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అగ్ని బాధితురాలు ఆదుకున్న రాష్ట్ర వైసీపీ నాయకులు



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండ ల కేంద్రమైన చాగలమర్రిలోని కొత్త ఎస్సీ కాలనీకి చెందిన మద్దూరు అంకాలమ్మ కు చెందిన గుడిసె బుధవారం రోజు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదా నికి గురై కాలిపోయింది. స్పందిం చిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ భాదిత కుటుంబానికి పదివేల నగదును గురవారం అందజేశారు. భాదిత కుటుంబానికి ప్రభుత్వం తరుపున పక్కా గృహాన్ని మంజూరు చేయాలనీ తహసీల్దారుకు కోరారు.ఆయన వెంట వ్యాపారవేత్త చక్రం షబ్బీర్ అహ్మద్ గేట్ల మాబు,వి షరీఫ్, ఎంపిటీసీ ఫయాజ్, ఓబులేసు, లూరదయ్య, ఇబ్రహీం,షేక్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ అధికారులపై మండిపడ్డ బి.సి

**– బస్టాండు సమీపంలో నిండిపోయిన డ్రైనేజి వ్యవస్థ**



డ్రైనేజిని పరిశీలిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని ఆర్టీసి బస్టాండు వద్ద డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా నిండిపోయి చెత్తాచెదారాల తో నిండిపోవడంతో దాన్ని పరిశీలించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పంచాయితీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే డ్రైనేజి కాల్వలను చెత్తాచెదారాలను తొలగించాల ని ఆయన ఆదేశించారు. అంతేకాక గురు వారం సాయంత్రం నాటికి డ్రైనేజి వ్యవస్థ నంతా శుభ్రపరిచి తనకు ప్రత్యేకంగా ఫోటోలు తీసి పంపించాలని పంచాయితీ అధికారులను ఆదేశించారు. బనగానపల్లె పట్టణంలో ఆర్.అండ్.బి డివైడర్‌పైనున్న చెత్తాచెదారాలను తొలగించి మొక్కలునాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మహాత్మాగాంధీకి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఏ ఓ శ్యామల, ఈఓఆర్డీ రామక్రిష్ణవేణి, ఏపిఓ వసుధ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింసలే ఆయుధా లుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ చూపిన బాటలో నడవాలని కోరారు. తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారని గాంధీ భారతదేశం పై చెరగని ముద్ర వేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోసీనియర్ అసిస్టెంట్ శేఖర్,జూనియర్ అసిస్టెంట్ కిరణ్,టైపిస్ట్ ఫణీంద్ర, ఈ సి వరదరాజులు, ఉపాధి సిబ్బంది మనోహర్ ,ప్రియా స్వప్న,రోజా రాణి,శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అహింసావాది జాతిపిత మహాత్మా గాంధీ



**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్:** అహింసావాది మన జాతిపిత మహాత్మా గాంధీ అని జిల్లా కాంగ్రెస్అధ్యక్షులు పి.మురళీకృష్ణ అన్నారు. సమాజంలో నేడు చిన్న చిన్న వివాదాలు పంతాలకు పట్టింపులకు పోయి దాడులు ప్రతి దాడులు హత్యలు ప్రతీకార హత్యలు జరుగుతున్న ఈ కాలంలో ఒక్క అహింసా మార్గం ద్వారానే భారతదేశానికి స్వాతంత్ర్య ం తెచ్చిపెట్టిన మహోన్నత వ్యక్తి మహనీ యుడు మన జాతిపిత మహాత్మా గాంధీ అనిప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని మురళీకృష్ణ అభిప్రాయ పడ్డారు.బుధవారం జిల్లా కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యా లయంలో జరిగిన కార్యక్రమంలో కార్యక ర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ శాంతి, సహనం, ఓర్పు గలవారని బ్రిటీష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారని అలాంటి మహనీయుల త్యాగాలను భారత జాతి ఎన్నటికీ మరువలేమన్నారు. ముందుగాకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల గాంధీ పార్కు నందలి మహాత్మా గాంధీ విగ్రహని కి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటమున కు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరుగినది.ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్‌బాబు , పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ డివి సాంబశివుడు, కాంగ్రెస్ నాయకులు ఎన్ చంద్రశేఖర్,, ఈ లాజరస్,, మల్లేశ్వరి, శ్రీలత మొదలగు వారు పాల్గొన్నారు.

# హామీల అమలులో విఫలమైన కూటమి ప్రభుత్వం

**వైసిపి పై బురదజల్లే పనులు మానుకోవాలి**
**మీ ఎమ్మెల్యేలు అక్రమార్గాన సంపద సృష్టించుకుంటున్నారు..**



విలేకరుల సమావేశంలో మాట్లాతున్న మాజీ ఎమ్మెల్యే గంగుల

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ శాసనసభ్యులు గంగుల నాని ఆరోపించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏమి మాట్లాడారో ప్రజలందరికీ తెలుసన్నారు. అప్పుల్లో ఉన్నామని సంక్షే మ పథకాలు అమలు చేయలేమని చెప్పడం జరిగిందన్నారు. సంప ద సృష్టిస్తామని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎన్నికల సభ ల్లో ఆయన చెప్పారని ప్రతిదానికి ఒక ప్రణాళిక ఉందని ఆయన తనయుడు లోకేష్ చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్ తప్ప ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. తల్లికి వందనం, మహిళకు నెలకు 1500 రూపాయలు, రైతులకు క్రాఫ్ ఇన్సూరెన్స్, పంట నష్టం, వరికి మద్దతు ధర ఏమయ్యాయి అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం మరో శ్రీలంకగా మారుతుం దని చంద్రబాబు చెప్పారని ఆయన ఎద్దేవా చేశారు. కరోనా సమ యంలో కూడా ప్రజలకు సంక్షేమం అందించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. ఆరోగ్యశ్రీ ఎత్తేశారని 17 మెడికల్ కాలేజీ లను నిర్వహించలేమని చేతులు ఎత్తేశారని గంగుల నాని విమర్శించారు. మంజూరైన మెడికల్ కళాశాలను చంద్రబాబు వెనక్కి పంపించి విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశారన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు ఏది కరెక్ట్‌గా ఆయన చెప్పలేకపోతున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారా లేదా అనేది స్పష్టత ఇవ్వా లన్నారు. ప్రజలు చంద్రబాబు మొఖం చూసి ఓట్లు వేయలేదని ఆయన ఇచ్చిన హామీలను చూసి ఓట్లు వేశారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పిన ఆయన సంపద సృష్టించలేకపోయారని ఆయన ఎమ్మెల్యేలు మాత్రం అక్రమార్గాన సంపద సృష్టించుకుంటున్నారన్నా రు. ఇప్పటికైనా వైసీపీపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని హామీలు అమలు చేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజలకు మీరు చేసిన మోసాలను ప్రతి గడపకు వెళ్లి చెప్పడం జరుగుతుందన్నారు. ప్రజలతో కలిసి తాము ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డిలు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న హత్యకేసులో నిందితులు అరెస్ట్

**హత్యలో పాల్గొన్న ముగ్గురు వ్యక్తులును రిమాండ్ కు పంపిన పోలీసుల..**
**ఈరన్నను బెదిరించిన కేసులో మరో ముగ్గురు పై కూడా కేసులు నమోదు..**
**కేసును త్వరగా ఛేదించిన సిఐ, ఎస్సై లను అభినందించిన డిఎస్పి..**

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలంలోని అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ బండారి కురువ ఈరన్న ను ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు కోసం హత్య చేసిన అదే గ్రామానికి చెందిన పెద్ద రామన్న కుమారుడు దబ్బల గాదిలింగ,దబ్బల తిక్కన్న కుమారుడు గోవర్ధన్,కురుకుంద శ్రీనివాసులు కొడుకు మహేష్ అనే ముగ్గురుతో పాటు ఈరన్నను ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేయాలని బెదిరించిన మంగలి గోపి,బొగ్గుల ఈరన్న,బోయ రామదాసులపై కేసులు నమోదు చేసి హత్య చేసిన ముగ్గురు దబ్బల గాదిలింగ, గోవర్ధన్,మహేష్‌లను హత్యకు ఉపయోగించి న గొడ్డలితో పాటు మూడు బైక్ లు,రెండు ఫోన్ లను స్వాధీనం చేసుకొని నిందితులను ఆదోని వై జంక్షన్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి వెంకతరామయ్య తెలిపారు.గురువారం పత్తి కొండ డిఎస్పి వెంకట రామయ్య ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. అరికెర గ్రామానికి చెందిన బండారి కురువ ఈరన్న గ్రామంలో జరిగే ఉపాధి హామీ పనులకు 2019 నుండి ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు.అయితే 2024 టీడీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దబ్బల గాదిలింగ తన బంధువులు,మిత్రులు అయిన గోవర్ధన్, గోపి,బొగ్గుల ఈరన్న,మహేష్, రామదాసు లతో కలిసి ఈరన్న ను ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేయాలని డిసెంబర్ లో ఇంటికి వచ్చి బెదిరించాడు. అయితే ఈరన్న కర్నూలు ఎంపీ పంచలింగాల నాగరాజు ను కలవడానికి వెళు తున్నాడని అతను కలిస్తే ఫీల్డ్ అసిస్టెంట్ పదవి తనకు రాదని గ్రహించి ఎలాగయినా ఫీల్డ్ అసిస్టెంట్ కావాలంటే ఈరన్న ను హత్య చేయాలని తలంచి ఈ నెల 24 వతేది ఉదయం 10 నుండి 12 గంటల మధ్య ఉపాధి హామీ పనుల కొలతల కోసం బైక్ పై వెళ్తున్న బండారి ఈరన్నను అపి కళ్ళలోకి కారం చల్లి గొడ్డలితో నరికినట్లు తెలిపారు. హత్య చేసిన వారిపై కేసు నమోదు చేసి విచారించగా ముగ్గురు హత్యకు పథకం పన్నగా మిగతా ముగ్గురు ఈరన్న ను బెదిరించినందున భార్య నాగ వేణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను సిఐ వెంకటా చలపతి,ఎస్సై దిలీప్ కుమార్, పోలీసు సిబ్బంది సహాయంతో పట్టుకొని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.

## ఆళ్లగడ్డలో ఫ్లాగ్ మార్చ్ పై అవగాహన కార్యక్రమం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:**

పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ పై డి.ఎస్.పి ప్రమోద్ ఆధ్వర్యంలో అవగా హన కార్యక్రమం నిర్వహించారు.. పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్ ఆక్ట్ యాక్ట్ అమలులో ఉన్నందున అన్ని ర్యాలీలు సమావేశాలు సభలు నిషేధమన్నారు.. ఒకవేళ ర్యాలీలు, సమావేశాలు జరుపుకో వాలంటే డీఎస్పీ కార్యాలయానికి వచ్చి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. బైకులను పెద్ద శబ్దాలతో నడిపి ప్రజాశాంతికి భంగం కలిగిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.. ప్రజలు అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనకూడదన్నారు.. మీ ప్రాంతంలో ఎవరైనా అనుమానితులు, ఇతర ప్రాంతాల రౌడీషీటర్లు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు మురళీధర్ రెడ్డి, చిరంజీవి ఎస్ఐలు నగీన, హరిప్రసాద్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డి.ఎస్.పి ప్రమోద్

సూర్య



# మాస్టర్ ప్లాన్ ప్రకారం మహానంది క్షేత్రం అభివృద్ధి

## – రూ.7.48 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం – ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రాన్ని మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తామని, భక్తులు ఆహ్లాదకర వాతావరణంలో దర్శనం చేసుకునే విధంగా క్షేత్రాన్ని అభివృద్ధి పరుస్తామని శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది క్షేత్రంలో ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం మహానంది నుంచి వ్యవసాయ కళాశాల వరకు రూ. 7.48 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈశ్వర్‌నగర్ కాలనీలో, తహసీల్దార్ కార్యాలయం వద్ద నూతనంగా వెసిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. అనంతరం దేవస్థానం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మహానంది క్షేత్రానికి ఆధునిక వసతులతో కూడిన మాస్టర్ ప్లాన్‌ను గీయించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి మహానంది క్షేత్రాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. 2019లో మంజూరైన మహానంది నుంచి బోయిలకుంట్ల వరకు ఉన్న రోడ్డు మంజూరైనా ఈ 3 కిలోమీటర్ల రోడ్డును వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసుకోలేకపోయిందని అన్నారు. స్వలాభాల కోసమే పాలన చేశారు తప్ప ఎక్కడ అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు లేవని, అటువంటి వాళ్లు కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోను, ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు సుముఖంగానే ఉందని అన్నారు. లోటు బడ్జెట్ పూర్తి కాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శ్రీశైలం క్షేత్రానికి వస్తున్నారని,ఆయనకు మహానంది క్షేత్రానికి రావాల్సిందిగా ఆహ్వానించామని అన్నారు. ఇక్కడి పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ సహకారాన్ని కోరుతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధుల సేకరణకు కోరుతామని అన్నారు. భక్తుల సౌకర్యార్థం టీటీడీ నూతన వసతి గృహాలపై మరో 55 వసతి గదులు నిర్మించేందుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని అన్నారు. మా ప్రభుత్వం మాయ మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, అభివృద్ధిని చేతల్లో చేసి చూపిస్తామని అన్నారు. మహాశివరాత్రి పర్వదిన అనంతరం బీటీ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయిస్తామని అన్నారు. పాలేరు వాగుపై వంతెన నిర్మిస్తామని అన్నారు. ఇందుకు గాను రూ. 7.48 కోట్లతో టెండర్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. వీరి వెంట కేసికెనాల్ కర్నూలు–కడప చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్విని, టీడీపీ నాయకులు క్రాంతికుమార్, నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాజ, కూటమి కార్యకర్తలు పడకండ్ల నాగేశ్వరరావు, రవి నాథరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహానంది పూజలు :** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానందిలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. గురువారం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, వేదపండితు లు బ్రహ్మశ్రీ రవిశంకర అవధాని స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా అధికారులు శేష వస్త్రంతో, జ్ఞాపికతో సత్కరించారు. వీరి వెంట ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.



మహానంది క్షేత్రంలో బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా



ఎమ్మెల్యే బుడ్డాకు జ్ఞాపికను అందజేస్తున్న అధికారులు

# పాలన చేతకాకపోతే గద్దె దిగండి

- ప్రజలకు ఇచ్చిన హామీలకు పాడెకట్టిన సిఎం చంద్రబాబు
- హామీలను నెరవేర్చలేక వైయస్.జగన్‌పై విషం చిమ్మడం సిగ్గుచేటు
- 9నెలల తక్కువ కాలంలోనే రూ.1.19లక్షల కోట్ల అప్పులు
- రాబోయే రోజులలో కూటమికి ఓటమి తప్పదు..
- పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రజలకు బూటకపు హామీలిచ్చి, ప్రజలకు గాలిలో మేడలు కట్టించి, నేడు అధికారంలోకి వచ్చిన సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గత వైకాపా ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ఊబిలో ఉంచేశాడని, ఇచ్చిన హామీలు నెరవేర్చడం కష్టమంటూ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచి, సూపర్ సిక్స్ పథకాలకు పాడె కట్టి, నమ్మి ఓట్లేసిన రాష్ట్ర ప్రజలకు పంగనామాలు పెట్టిన ఘనత, కీర్తి ఒక్క ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే సాధ్యమైందని, పాలన చేతకానప్పుడు గద్దె దిగిపోవాలని పత్తికొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆరోపించారు. మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి, ఎన్నికల హామీలతో కనికట్టు చేసి, మాయమర్మం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డు ఎట్టకేలకు హామీలను నెరవేర్చేదిలేదని తన ముసు గును తీసేశారన్నారు. ఏ హామీ అయితే ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చారో నేడు ఆ హామీలను నెరవేర్చలేమని, పథకాలు ప్రజలకు ఇవ్వలేమని నిస్సిగ్గుగా ప్రకటించి ప్రజలను దగా చేశారన్నారు. సాక్షాత్తు సచివాలయంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి భయంవేస్తుందంటూ, ఎలాంటి సంకోచం లేకుండా ప్రజల మద్య తిరగడం ఒక్క చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో వైయస్.జగనన్న చెప్పిన చంద్రముఖి సినిమాలోని డైలాగును ఆమె గుర్తుచేశారు. మాట ఇచ్చి తప్పిన చంద్రబాబును ప్రజలు ఎప్పుడు మర్చిపోరని, జగన్ విశ్వసనీయతను కూడా గుర్తుపెట్టు కుంటారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి 9 నెలల కావస్తున్న అతితక్కువ కాలంలోనే దాదాపు రూ. 1.19 లక్షల కోట్ల అప్పులు తీసుకొచ్చారని, మరి అప్పులతో ఎక్కడ సంపద సృష్టించారు, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో అన్న విషయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో అమ్మఒడి, ఉచిత బస్సు, రైతన్నలకి పెట్టుబడి సాయం, 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500లు, 20 లక్షల ఉద్యోగాలు ఇవన్నీ ఎక్కడా అని ప్రజల తరపున ప్రశ్నిస్తున్నామన్నారు. ఎన్నికల ముందు జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్రం శ్రీలంకగా మారిందని, ఆంధ్రప్రదేశ్‌కి అప్పే శాపమనీ, మరి అలాంటప్పుడు మీరు సూపర్ సిక్స్ పథకాలు ఎలా ఇస్తామని ప్రజలకు హామిచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఖచ్చితంగా రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా ప్రతిపక్షపార్టీ హోదాలో వైయస్ఆర్‌సిపి తరపున పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో వైయస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కె. ప్రదీప్‌కుమార్‌రెడ్డి, క్రిష్ణగిరి మండల కన్వీనర్ ఆర్‌బి.వెంకటరాముడు, అనుబంధ సంఘాల పత్తికొండ తాలూకా అధ్యక్షులు, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల వైకాపా నాయకులు, పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే జాతీయవాదం పెంపొందించుకోవాలి

## – మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్



మాట్లాతున్న టీ.జీ వెంకటేశ్

**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు జాతీయ వాదాని పెంపొందిచు కోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీ.జీవెంకటేష్ అన్నారు. గురువారం కె.వి.ఆర్ కళాశాల ఆవరణలో క్లస్టర్ యూనివర్సిటీ, సాహితీ సదుసుల ఆధ్వర్యంలో గాంధీయ వ్యాధి టి.కే.ఆర్.శర్మ శతజయంతి వేడుకలను ఉపకులపతి డివిఆర్ సాయిగోపాల్ తో కలిసి ఆయన ప్రారభించారు. ఈ సంర్భంగా టీ.జీ వెంకటేష్ మాట్లాడుతూ... గాంధీజీ ఏ ఒక్క వర్గం కోసం పోరాటం చేయలేదని. దేశ ప్రజల స్వాత్రత్యం కోసం పోరాడారు అని గుర్తు చేశారు. జిల్లాకు చెందిన టి.కే.ఆర్. శర్మ గాంధీజీ స్ఫూర్తితో అనేక సేవకార్ర్యకమాలతో పాటు సూమారు అనేక ఆస్తులను సైత్యం పేద ప్రజలకు ఇచ్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐ.ఏ.ఎస్. చక్రపాణి, చంద్రశేఖర్ కల్లూకురా వి.హేచ్.పి. అంతర్‌జాతీయ మాజీ అధ్యక్షులు రాఘవరెడ్డి, పి.వి ప్రభాకర్ రావు తదితరులు పాల్గోన్నారు.

# మన్నించు.. మహాత్మ

- వర్ధంతి రోజు గాంధీజీ విగ్రహానికి అవమానం
- సి.బెళగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోసిపోయిన మహాత్ముని విగ్రహం



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మ గాంధీ 77వ వర్ధంతి రోజు మహాత్ముడి విగ్రహం బిసిపోయి కనిపించింది.దేశంలో ప్రతి మారుమూల పల్లెలో సైతం ప్రతి పౌరుడు మహాత్ముడికి జనవరి 30 న వర్ధంతి నివాళులు అర్పిస్తుంది భారతదేశం.జాతి సమగ్రతను,ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికి ఆదర్శమైంది. 200సంవత్సరాల బ్రిటిష్ పాలనను ఎదురించి పోరాడిన ఘనత గాంధీజీధి. గాంధీజీ ప్రత్తిపాదించిన గ్రామ స్వరాజ్యం ఈరోజు మనం అమలు పరుస్తున్న పంచాయతీ రాజ్ వ్యవస్థకు మూలం, మాతృదేశమైన భారత దేశ స్వాతంత్రానికి గాంధీజీ చేసిన అహింసాయూత పోరాటం దేశ ప్రజలకే కాదు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు స్ఫూర్తిదయాకంగా నిలిచింది. గాంధీజీ జీవితం,ఆదర్శలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకాలు అటువంటి మహాత్ముని వర్ధంతి సందర్భంగా మహాత్ముని విగ్రహం కనీసం గౌరవంకు నోచుకోలేక బోసిపోయింది. జనవరి 30 గాంధీజీ వర్ధంతి అనే సంగతి మరిచారో.. ఏమో గాని మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వర్ధంతి రోజు గాంధీజీ విగ్రహం బోసిపోయి కనిపించింది, అందుకే మన్నించు.. మహాత్మా.. అని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం : మంత్రి



అర్జీలను స్వీకరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారంనాడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో వారు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గం నుండే కాక నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రి బి.సికి వినతీపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నామని అన్నారు. వచ్చిన అర్జీలలో కొన్నింటికి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వార ఆదేశాలు జారీ చేశారు. అర్జీలన్నింటిని ఆయా శాఖల అధికారులకు పంపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి బి.సి తెలిపారు.